

అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న మంత్రి శ్రీధర్ బాబు, కలెక్టర్ కోయ శ్రీహర్ష, ఎమ్మెల్యేలు విజయరమణారావు, మక్కాన్ సింగ్, మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి

# ఊరూరా అంబేద్కర్‌కు ఘన నివాళి

పెద్దపల్లి/గోదావరిఖని/మంథని/మంథని రూరల్/ ముత్తారం/కాల్వశ్రీరాంపూర్/పెద్దపల్లి టౌన్/రామగిరి/జూలపల్లి/ఎలిగేడు/ధర్మారం/కమాన్‌పూర్/జ్యోతినగర్/యైటింక్లయిన్ కాలనీ/కమాన్‌పూర్, నమస్తే తెలంగాణ : జిల్లాలో సోమవారం అంబేద్కర్ జయంతి ఘనంగా నిర్వహించారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, మంత్రి శ్రీధర్ బాబు, ఎంపీ వంశీకృష్ణ, ఎమ్మెల్యేలు విజయరమణా రావు, మక్కాన్ సింగ్, మాజీ ఎమ్మెల్యేలు, అధికారులు, దళిత సంఘాలు, ఆయా పార్టీల నాయకులు అంబేద్కర్ విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. పలు చోట్ల వివిధ సంఘాల నాయకులు ర్యాలీలు తీశారు.

జిల్లా కేంద్రంలో కలెక్టర్ కోయ శ్రీహర్ష, ఎంపీ వంశీకృష్ణ, ఎమ్మెల్యే విజయరమణారావు,మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. 134వ జయంతి ఉత్సవాల వేడుకల్లో కలెక్టర్, ఎంపీ, ఎమ్మెల్యే పాల్గొన్నారు. కులాంతర వివాహాలు చేసుకున్న దంపతులకు చెక్కులు అందజేశారు. గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్యగౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ ఈర్ల స్వరూప, జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి వినోద్‌కుమార్, దళిత , అంబేద్కర్ సంఘాల నాయకులు మామిడిపల్లి బాపయ్య, బొంకూరి కైలాసం, టీఎన్జీవో అధ్యక్షుడు బొంకూరి శంకర్, పల్లె కనుకయ్య తదితరులు పాల్గొన్నారు. పెద్దపల్లిలోని విద్యుత్ శాఖ ఎస్ఈ కార్యాలయంలో ఎస్ఈ కంకటి మాధవరావు, మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేశ్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. జూలపల్లి మండలంలో పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు, మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రఘువీర్‌సింగ్ వేర్వేరుగా వేడుకలకు హాజరయ్యారు. కార్యక్రమంలో మాజీ సర్పంచులు, ఎంపీటీసీ సభ్యుల ఫోరం మండలాధ్యక్షులు దారబోయిన నరసింహం, దండె వెంకటేశం, నాయకులు పాల్గొన్నారు.ఓదెల మండలంలోని కొలనూర్‌లో అంబేద్కర్ చిత్రపటంతో ర్యాలీ జరిపారు. అంబేద్కర్ విగ్రహం పై పూలతో వర్షం కురిపించారు. అంబేద్కర్ సంఘ రాష్ట్ర నాయకుడు మాటూరి, రత్నం, మద్దెల నర్సయ్య, కారెంగుల శ్రీనివాస్ పాల్గొన్నారు. కాల్వశ్రీరాంపూర్ మండలంలో ప్రభుత్వ కార్యాలయాలతో పాటు వివిధ సంఘాల ఆధ్వర్యంలో నివాళులర్పించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీలు నూనేటి సంపత్, గోపగాని సారయ్యగౌడ్, మాల మహానాడు జిల్లా కన్వీనర్ మాదాసి సతీశ్, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు ఉమా మహేశ్వర్ , పలువురు మాజీ ప్రజా ప్రతినిధులు తదితరులు ఉన్నారు. కాల్వశ్రీరాంపూర్‌లో మాల సంఘం, అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో పోటాపోటీ గా వేడుకలు నిర్వహించారు. వేర్వేరుగా కార్యక్రమాలు నిర్వహించడం చర్చనీయాంశమైంది.

**అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి**

అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రభుత్వం కృషి చేస్తున్నదని రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్‌ఠాకూర్ అన్నారు. రామగుండం నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకలకు హాజరయ్యారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో రామగుండం ఇన్‌చార్జి కమిషనర్ జే.అరుణ శ్రీ, మాజీ మేయర్ కొంకటి లక్ష్మీనారాయణ, మాజీ కార్పొరేటర్లు, వివిధ పార్టీల నాయకులు, అంబేద్కర్ యువజన సంఘం నాయకులు పాల్గొన్నారు. రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో పలు సంస్థలు, సంఘాలు అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు.

యైటింక్లయిన్‌కాలనీలోని షాపింగ్ కాంప్లెక్స్ సమీపంలో అంబేద్కర్ విగ్రహం వద్ద సింగరేణి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమాన్ని ఆర్జీ–2 జీఎం బండి వెంకటయ్య జ్యోతి ప్రజ్వలన చేసి, విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. సింగరేణి ఉన్నత పాఠశాల విద్యార్థులకు వ్యాసరచన పోటీల్లో గెలుపొందిన వారికి జీఎం బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో రెస్క్యూ జీఎం కాంరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, ఎస్ఓటూ జీఎం ఇన్‌చార్జి ఉదయ్ హరిజన్, గుర్తింపు సంఘం కార్యదర్శి జీగురు రవీందర్, లైజనింగ్ అధికారి ఎస్ అనిల్ కుమార్,ఏజీఎం(ఎ) ఎర్రన్న, జేటీవో రాధాకృష్ణ, డీవైపీఎం వంశీధర్, ఎస్టీ అసోసియేషన్ అధ్యక్షుడు బదావత్ శంకర్‌నాయక్ పాల్గొన్నారు. రామగుండం ఎన్టీపీసీ ఆధ్వర్యంలో టౌన్‌షిప్‌లో ఘనంగా వేడుకలు జరిగాయి. ఎన్టీపీసీ ఆపరేషన్ అండ్ మెయింటెనెన్స్ జీఎం అలోక్‌కుమార్ త్రిపాఠి అంబేద్కర్ పార్కులోని బాబా సాహెబ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఇక్కడ ఎన్టీపీసీ ఎన్‌బీసీ మెంబర్ బాబర్ సలీంపాషా, ఎన్టీపీసీ జీఎంలు, ఏజీఎంహెచ్‌ఆర్ బిజోయ్‌కుమార్ సిక్దర్, ఎన్టీపీసీ ఎస్సీ, ఎస్టీ సంక్షేమ సంఘం, మజ్దూర్ యూనియన్ నాయకులు ఉన్నారు. ఎన్టీపీసీ మేడిపల్లి సెంటర్‌లో పెగడపల్లి నారాయణ ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. రామగుండం రైల్వేస్టేషన్‌లో హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఫర్ ఇండియా జిల్లా అధ్యక్షుడు కొండల రాజేందర్ ఆధ్వర్యంలో వేడుకలు జరిగాయి,. సింగరేణి ఆర్జీ–1 ఆధ్వర్యంలో ఖని ప్రధానచౌరస్తా నుంచి డప్పు కళాకారులు, కోలాట బృందంతో భారీ ర్యాలీ తీశారు. స్థానిక జీఎం కార్యాలయం వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్, ఆర్జీ–1 జీఎం లలిత్‌కుమార్ పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఇక్కడ డీజీఎం పర్సనల్ కిరణ్‌బాబు, ఏఐటీయూసీ సెంట్రల్ సెక్రటరీ స్వామి, సీఎంవోఏఐ ప్రెసిడెంట్ దామోదర్‌రావు, ఎస్సీ లైజన్ ఆఫీసర్ దొంతల వెంకటేశ్వర్లు, ఎస్టీ, ఎస్టీ లైజన్ ఆఫీసర్లు పురుమాళ్ళ శ్రీనివాస్, తేజావత్ సురేశ్, సింగరేణి కాలరీస్ ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ వసంత్‌కుమార్, బ్రాంచీ సెక్రటరీ ఆరెల్లి పోశం, ఇన్‌చార్జి ఎస్ఓటూ జీఎం సాయిప్రసాద్, ఎస్సీ, ఎస్టీ అసోసియేషన్, బీసీ సంఘం నాయకులు ఉన్నారు. తెలంగాణ బొగ్గుగని కార్మిక సంఘం కేంద్ర కార్యాలయంలో జరిగిన వేడుకల్లో వర్కింగ్ ప్రెసిడెంట్ మాదాసు రామమూర్తి, కేంద్ర సీనియర్ ఉపాధ్యక్షుడు నూనె కొమురయ్య అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఇక్కడ నాయకులు పీ రవి, ఎల్ వెంకటేశ్, జాహిద్‌పాషా, చెల్పూరి సతీశ్, సత్యనారాయణ, పోలాడి శ్రీనివాసరావు, చల్ల రవీందర్‌రెడ్డి, మోదంపల్లి రాజేశం, పిట్ సెక్రటరీలు ఉప్పులేటి తిరుపతి, రొడ్డ సంపత్, అడ్డగట్ల గోపి, సురేందర్, మహేందర్‌రెడ్డి, కోయడ రమేశ్, పర్లపల్లి అభిషేక్, వెంకటస్వామి, శ్రీను, మురళి, రాములు, రాజ్‌కుమార్, ప్రసాద్ ఉన్నారు. అలాగే స్థానిక భాస్కర్‌రావు భవన్‌లో ఏఐటీయూసీ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు ఎంఏ గౌస్ ఆధ్వర్యంలో వేడుకలు జరిపారు. రామగుండం పోలీసు కమిషనరేట్‌లో సీపీ అంబర్ కిషోర్ ఝా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఇక్కడ అడిషనల్ అడ్మిన్ డీసీపీ రాజు, స్పెషల్ బ్రాంచీ ఏసీపీ రాఘవేంద్రరావు, ఆర్ఐ దామోదర్, శ్రీనివాస్, వామనమూర్తి, హరీశ్, తదితరులు ఉన్నారు. ఆర్‌ఎఫ్‌సీఎల్‌లో సైట్ ఇన్‌చార్జి, సీజీఎం ఉదయ్ రాజహంస అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. గోదావరిఖని బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో అసోసియేషన్ అధ్యక్షుడు తౌటం సతీశ్, ప్రధానకార్యదర్శి సిరిగి సంజయ్‌కుమార్, నాయకులు దేశెట్టి అంజయ్య, ఉమర్, ముచ్చకుర్తి కుమార్, ప్రదీప్‌కుమార్, గాదె శ్రీలత, సీనియర్, జూనియర్ న్యాయవాదులు ఉన్నారు. సింగరేణి ఆర్జీ–3, ఏపీఏ ఏరియాల ఆధ్వర్యంలో స్థానిక రాణీ రుద్రమదేవి స్టేడియంలోని సీఈఆర్ క్లబ్‌లో అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆర్జీ–3 జీఎం సుధాకర్ రావు, ఏపీఏ ఇన్‌ఛార్జి జీఎం సత్యనారాయణ జెండావిష్కరణ చేశారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. వివిధ పాఠశాలల విద్యార్థులకు అంబేద్కర్ జీవిత చరిత్రపై వ్యాసరచన పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. సాంస్కృతిక ప్రదర్శనలు అలరించాయి. కార్యక్రమంలో కార్మిక సంఘాల నాయకులు రామచంద్రారెడ్డి, కోట రవీందర్ రెడ్డి, అధికారుల సంఘం ప్రతినిధి నాగేశ్వరరావు, లైజన్ అధికారి ఎల్‌వి నాయక్, ఎస్సీ,ఎస్టీ ఉద్యోగ సంఘాలప్రతినిధులు పాల్గొన్నారు. రామగిరి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో జరిగిన వేడుకల్లో ఎంపీడీవో శైలజారాణి, జూనియర్ అసిస్టెంట్ ఎండీ షరీఫ్ నివాళులర్పించారు. కమాన్‌పూర్‌లో అంబేద్కర్ విగ్రహానికి పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ పూలమాల వేసి నివాళులర్పించారు. దళిత సంఘం నాయకులు కుక్క రవీందర్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ ఇనగంటి భాస్కరరావు, మాజీ ఎంపీపీ కోలేటి మారుతి, వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు. అలాగే మండల కేంద్రంతోపాటు పలు గ్రామాలలో అంబేద్కర్ జయంతి వేడుకలు నిర్వహించారు. కమాన్‌పూర్, జూలపల్లి గ్రామాలకు చెందిన యువకులు అన్నదానాలు చేశారు. ఇక్కడ సంద వంశీ, కల్లెపల్లి వరప్రసాద్, ఎరుగురాల శ్రీనివాస్, చీకటి ఆంజనేయులు, మాటేటి హరీష్, కోలేటి మహేశ్ తదితరులు పాల్గొన్నారు. మంథని పట్టణంతో పాటు గ్రామాల్లో వేడుకలు జరిగాయి. రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, కలెక్టర్ కోయ శ్రీహర్ష, పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ నివాళులర్పించారు. మంథనిలోని అంబేద్కర్ చౌరస్తాలో జయంతి సభ నిర్వహించారు. మాల మహానాడు సంఘం, బీఎస్పీ నాయకులు నివాళులర్పించడంతో పాటు బైక్ ర్యాలీ నిర్వహించారు. వేర్వేరుగా జరిగిన ఈ కార్యక్రమాల్లో బీఎస్పీ నాయకులు జనగామ రవికుమార్, బంధాలు, రాజేష్, రాజబాబు, మాల మహానాడు నాయకులు నూకల శంకర్, బానయ్య, ఆర్ల బాపు, జంజర్ల శేఖర్, శ్రీనివాసలతో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు. ముత్తారం మండలంలో నిర్వహించిన వేడుకల్లో తహసీల్దార్ మధుసూదన్ రెడ్డి, ఎంపీడీవో సురేశ్ , నాయకులు శ్రీనివాస్, పప్పు చంద్రమౌళి, భూపెల్లి మొగిలి, అలువోజు రవీందర్ చారి, బేద సంపత్, దాసరి రాజు, ఎడవేన రాజయ్య పాల్గొన్నారు.



మంథని : మహనీయుల దీక్షా పరులతో కలిసి సహపంక్తి భోజనాలు చేస్తున్న పుట్ట మధూకర్

## కాంగ్రెస్‌ది నీచ చరిత్ర

- అంబేద్కర్‌ను అవమానించింది
- అంబేద్కర్ గౌరవించిన గొప్పవ్యక్తి కేసీఆర్
- మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్

మంథని, ఏప్రిల్ 14: దళిత, బడుగు, బలహీనవర్గాల జీవితాల్లో వెలుగులు నింపిన మహనీయుడు అంబేద్కర్ అని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ కొనియాడారు. ఆయనను నాటి కాంగ్రెస్ ప్రభుత్వం అడుగడుగునా అవమానాలకు గురిచేసిందని విమర్శించారు. అంబేద్కర్ జయంతిని సోమవారం మంథనిలో బీఆర్‌ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ప్రత్యేకంగా అలంకరించిన రథంలో అంబేద్కర్ చిత్రపటాన్ని ఉంచి, రాజగృహ నుంచి అంబేద్కర్ చౌరస్తా మీదుగా అంబేద్కర్ నగర్‌లోని అంబేద్కర్‌కుంట వరకు శోభాయాత్ర తీశారు. అనంతరం స్థానిక అంబేద్కర్ చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహానికి, అంబేద్కర్ కుంట చెరువులో అంబేద్కర్, బుద్ధుడి విగ్రహాలకు మున్సిపల్ మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ పుట్ట శైలజతో కలిసి మధూకర్ నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ అంబేద్కర్ చరిత్రను తగ్గించే కుట్ర చేసిందని, భారతరత్న ఇవ్వకుండా అడుగడుగునా అవమానించిందని విమర్శించారు. అంబేద్కర్ కొందరికే పరిమితమని చెబుతూ, కనీసం విగ్రహాలను ముట్టుకునే వారు కాదన్నారు. నియోజకవర్గంలో శిలాఫలకాలు కూడా వేయకుండా అంబేద్కర్ విగ్రహాలను ఆవిష్కరించారని గుర్తుచేశారు. పోరాడి సాధించుకున్న రాష్ట్రంలో తొలి సీఎం కేసీఆర్ హయాంలో దేశంలోనే ఎక్కడా లేనివిధంగా 125 అడుగుల అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేసి గౌరవించారన్నారు. నాడు విస్మరించిన కాంగ్రెస్ నాయకులు నేడు ఓట్ల కోసం అంబేద్కర్ చిత్రపటాలను పట్టుకొని జయంతి వేడుకలను నిర్వహిస్తున్నారు. నియోజకవర్గ ప్రజల ఓట్లతో గెలిచిన ఎమ్మెల్యే కేవలం ఆయన తండ్రివి తప్పా మహనీయుల విగ్రహాలు ఏర్పాటు చేసిన దాఖలాలు లేవని విమర్శించారు. ఇప్పటికైనా ప్రజలు మహనీయుల చరిత్ర తెలుసుకోవాలన్నారు. అనంతరం మహనీయుల దీక్షాపరులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. తర్వాత పలువురు పుట్ట మధూకర్‌ను సన్మానించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు జక్కు రాకేశ్, తగరం శంకర్‌లాల్, తగరం సుమలత, ఎగోలపు శంకర్‌గౌడ్, పూదరి సత్యనారాయణ, ఆరెపల్లి కుమార్, యాకుబ్, మాచీడి రాజుగౌడ్, ఆకుల రాజబాపు, కన్నూరి శ్రీశైలం, కొండా రవీందర్, ఎరుకల రవి, కనవేన శ్రీనివాస్, పెగడ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ అందరివాడు: కోరుకంటి

గోదావరిఖని/కోల్‌సిటీ, ఏప్రిల్ 14: రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ అంబేద్కర్ అందరి వాడని రామగుండం మాజీ ఎమ్మెల్యే, బీఆర్‌ఎస్ పార్టీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు కోరుకంటి చందర్ అన్నారు. రామగుండం నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో గోదావరిఖనిలో జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. పలు రాజకీయ పార్టీల నాయకులు, దళిత సంఘాల నాయకులు హాజరయ్యారు. ముందుగా మున్సిపల్ కార్యాలయం వద్ద అంబేద్కర్ విగ్రహానికి మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం జయంతి సభలో ఆయన మాట్లాడారు. స్వరాష్ట్రం వచ్చాక తొలి సీఎం కేసీఆర్ గొప్పగా ఆలోచించి హైదరాబాద్ నడి బొడ్డున 125 అడుగుల ఎత్తయిన విగ్రహం ఏర్పాటు చేసి చరిత్ర సృష్టించారన్నారు. అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకవెళ్లిన ఘనత బీఆర్‌ఎస్ పార్టీకే దక్కుతుందన్నారు.

## గోపాల్ రావుపేటలో చోరీ

ధర్మారం, ఏప్రిల్ 14: గోపాలరావుపేట గ్రామంలో ఆదివారం రాత్రి పలువురి ఇండ్లలో దొంగలు చోరీకి పాల్పడ్డారు. స్థానిక ఎస్ఐ శీలం లక్ష్మణ్ తెలిపిన వివరాల ప్రకారం..గ్రామానికి చెందిన లింగాల ఆనందరావు అనే వ్యక్తి తన బంధువుల ఇంటిలో పెళ్లి ఉన్నందున తన ఇంటికి తాళం వేసి వెళ్లాడు. మరుసటి రోజు సోమవారం ఆనందరావు తన ఇంటికి వచ్చి చూసే సరికి తన ఇంటి తలుపుల తాళం పగులగొట్టి ఎవరో గుర్తు తెలియని దొంగలు ఇంటిలోకి ప్రవేశించి బీరువా తాళం పగులగొట్టి అందులో గల 3 తులాల బంగారు నెక్లస్ దొంగిలించారని నిర్ధారణ అయింది. దీంతో ఈ చోరీ సంఘటనపై అతని కొడుకు లింగాల అనిల్ కుమార్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాడు. ఇదే గ్రామంలో దొంగలు చింతల లక్ష్మిరెడ్డి ,కొమ్మ కనుకయ్య ఇండ్లలో కూడా దొంగతనం చేయడానికి ప్రయత్నించారు. ఈ మూడు చోరీ సంఘటనలపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై లక్ష్మణ్ తెలిపారు.

## హార్వెస్టర్ ఢీకొని ఒకరి మృతి

కాల్వశ్రీరాంపూర్, ఏప్రిల్14: జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలం వెంకట్రావుపల్లి లో ఆటోను హార్వెస్టర్ ఢీకొన్న సంఘటనలో కాల్వశ్రీరాంపూర్ మండలం మొట్లపల్లి గ్రామానికి చెందిన దాసరి కనుకమ్మ (55) అక్కడికక్కడే మృతి చెందగా, రాగుల వసంత కాలు విరిగింది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం సోమవారం మొట్లపల్లి నుండి మహిళా కూలీలు వెంకట్రావుపల్లెకు వరి పొలంలో కల్తీ విత్తనాలు ఏరడానికి ఆటోలో వెళ్లి ఇంటికి తిరిగి వస్తున్నారు. కూలీల ఆటో ముందు హార్వెస్టర్ వెళుతుండగా వెంకట్రావుపల్లి శివారులో తాటివనం వద్ద ఆర్టీసీ బస్సు ఎదురుగా రావడంతో హార్వెస్టర్‌ను డ్రైవర్ వెనక్కి తీస్తున్న క్రమంలో వెనకాలే ఉన్న ఆటోను గమనించకుండా ఆటోలో ఉన్న వారు ఎంత కేకలు వేసినా ఫుల్ సౌండ్ తో పాటలు వింటున్న డ్రైవర్ వినిపించుకోకుండా నిర్లక్ష్యంతో హార్వెస్టర్ ను వెనిక్కి తీస్తున్న క్రమంలో



దాసరి కనుకమ్మ (ఫైల్)

**మరొకరికి గాయాలు**

భయాందోళనకు చెందిన ఇద్దరు మహిళలు ఆటో దిగి పక్కకు వెల్దామనే ప్రయత్నంలో హార్వెస్టర్ మహిళలపై ఎక్కి వెనక్కి వచ్చింది. ఈప్రమాదంలో దాసరి కనుకమ్మ (55) అక్కడిక్కడే మృతి చెందగా, రాగుల వసంత కాలు విరిగింది. ఆటో డ్రైవర్ నాగరాజు వెంటనే ఆటోను రివర్స్ గేర్ వేసి వెనక్కి తీసుకువెళ్లడంతో మిగతా మహిళలకు ఎలాంటి ప్రమాదం జరుగలేదని లేదంటే ఆటోలు ఉన్న వారందరికి ప్రమాదం జరిగేదని కూలీలు, స్థానికులు తెలిపారు. సంఘటనా స్థలాన్ని పోలీసులు పరిశీలించారు.

## ఎన్టీపీసీలో ఫైర్ సర్వీస్‌డే

జ్యోతినగర్, ఏప్రిల్ 14: రామగుండం ఎన్టీపీసీలో సోమవారం జాతీయ అగ్నిమాపక సేవా దినోత్సవం జరిగింది. ఎన్టీపీసీ సీఐఎస్‌ఎఫ్ సీనియర్ కమాండెంట్ అరవింద్‌కుమార్, ఎన్టీపీసీ ఆపరేషన్ అండ్ మెయింటెనెన్స్ జీఎం అలోక్‌కుమార్ త్రిపాఠిలు దేశ సేవలో ప్రాణాలు అర్పించిన జవాన్‌లకు ఘన నివాళులర్పించి, సీఐఎస్‌ఎఫ్ సిబ్బందితో అగ్నిమాపక ప్రతిజ్ఞ చేయించారు. ఈ నెల 14 నుంచి 20 వరకు వారం రోజుల పాటు అగ్నిమాపక సేవా వారోత్సవాలు చెపడుతున్నట్లు ఈ సందర్భంగా సీఐఎస్‌ఎఫ్ డిప్యూటీ కమాండెంట్(అగ్నిమాపక) ఓవీకే శాస్త్రి పేర్కొన్నారు. అగ్నిమాపక భద్రతాపై ఉద్యోగులు, కుటుంబ సభ్యులు, పాఠశాల పిల్లలకు ఉపన్యాస, క్విజ్ పోటీలు, చిత్రలేఖనం పోటీలు చెపడుతున్నట్లు వివరించారు. అనంతరం అగ్నిమాపక భద్రత అవగాహన కరపత్రాలను ఎన్టీపీసీ జీఎం ఆవిష్కరించారు.

## ఉద్యోగవీరమణ హోంగార్డుకు సన్మానం

ఫర్టిలైజర్‌సిటీ, ఏప్రిల్ 14: బెల్లంపల్లి సబ్ యూనిట్‌లో హోంగార్డుగా విధులు నిర్వహిస్తున్న జీ రాజలింగు ఉద్యోగ విరమణ పొందగా రామగుండం పోలీసు కమిషనర్ అంబర్ కిషోర్‌ఝా సోమవారం సన్మానించారు. ఈ మేరకు కమిషనరేట్‌లో రామగుండం సీపీ హోంగార్డును ఘనంగా సన్మానించారు. ఇక్కడ అడిషనల్ డీసీపీ అడ్మిన్ రాజు, స్పెషల్ బ్రాంచీ ఏసీపీ రాఘవేంద్రరావు, ఆర్ఐ హోంగార్డు వామనమూర్తి ఉన్నారు.

## రైల్వేబోర్డు మెంబర్‌కు సన్మానం

గోదావరిఖని, ఏప్రిల్ 14: సికింద్రాబాద్ సౌత్ సెంట్రల్ రైల్వే డీఆర్‌యూసీసీ(రైల్వే బోర్డు మెంబర్) ఎన్నికైన అనుమాస శ్రీనివాస్‌ను సోమవారం పట్టణంలో సింగరేణి ఆపరేటర్లు, కార్మిక సంఘం నాయకులు ఘనంగా సన్మానించారు.

## అంబేద్కర్ స్ఫూర్తితో ముందుకుసాగాలి

- రోడ్డు నిర్మాణ పనులను నాణ్యతతో పూర్తి చేయాలి : మంత్రి శ్రీధర్ బాబు
- మచ్చుపేటలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన
- జిల్లాలో ఎస్సీ కమ్యూనిటీ హాల్ కు కృషి



ముత్తారం : శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న మంత్రి శ్రీధర్ బాబు

మంథని/మంథనిరూరల్/ముత్తారం, ఏప్రిల్ 14: అంబేద్కర్ స్ఫూర్తితో ముందుకుసాగాలని రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు అన్నారు. సోమవారం మంథని,ముత్తారంలో పలు అభివృద్ధి పనులకు శంకు స్థాపన చేశారు. మంథని ఎక్లాస్‌పూర్ నుంచి ఖమ్మంపల్లి రహదారి పునరుద్ధరణ పనులు, ఖమ్మంపల్లి నుంచి ఓడేడు వరకు బీటీ రోడ్డు నిర్మాణ పనులు, మంథని నుంచి ఓడెడ్ వరకు బీటీ రోడ్డు నిర్మాణ పనులకు సంబంధించిన శిలాఫలాకాలను జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షతో కలిసి మంత్రి శ్రీధర్ బాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా అభివృద్ధి పనులు శంకుస్థాపన చేయడం సంతోషంగా ఉందన్నారు. కోట్లాది రూపాయలతో నిర్మించ తలపెట్టిన రోడ్డు నిర్మాణ పనులను నాణ్యతతో పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత ఆర్‌అండ్‌బి ఎస్ఈ కిషన్‌రావు, ఈఈ భావ్‌సింగ్, ఆర్డీవో సురేష్, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

**ముత్తారంలో..**

ముత్తారం మండలం మచ్చుపేటలో పలు రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. మచ్చుపేటలో బగుళ్ల గుట్టలో దేవాలయ దర్శనానికి అనేక ప్రాంతాల నుంచి భక్తులు వస్తున్నారని, వారికి సౌకర్యంగా ఉండేలా రోడ్డు నిర్మాణం పనులు, విద్యుత్ లైన్ పనులు పూర్తి చేసుకున్నామని మంత్రి తెలిపారు.

**అంబేద్కర్ విగ్రహం ఆవిష్కరణ:**

మచ్చపేటలో ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహాని మంత్రి ఆవిష్కరించారు. పూలమాల వేసి నివాళులర్పించారు. అంబేద్కర్ స్ఫూర్తితో పెద్దపల్లి జిల్లా కేంద్రంలో ఎస్సీ కమ్యూనిటీ హాలును కోటీ రుపాయలతో నిర్మించి అందులో లైబ్రరీని ఏర్పాటు చేస్తామని దీనికి త్వరలో నిధులు మంజూరు చేస్తామని తెలిపారు. అనంతరం ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని మంత్రి ప్రారంభించారు.

**గ్రూప్-1 టాపర్‌కు సన్మానం**

అడవిశ్రీరాంపూర్ గ్రామానికి చెందిన మోత్కూరి సురేశ్ గ్రూప్ 1 ఫలితాల్లో 333 ర్యాంక్ సాధించగా మంత్రి శ్రీధర్ బాబు అతడిని సన్మానించారు. మంచి హోదాలో పనిచేస్తూ మండలానికి , తల్లి దండ్రులకు మంచి పేరు తీసుకరావాలని ఆకాంక్షంచారు. ఇక్కడ మండల పార్టీ అధ్యక్షుడు దొడ్డ బాలాజీ, మాజీ జడ్పీటీసీ చొప్పరి సదానందం, కాంగ్రేస్ నాయకులు, అధికారులు పాల్గోన్నారు.

## ఇదేనా సమానత్వం...?

కోల్‌సిటీ, ఏప్రిల్ 14: రాజ్యాంగ నిర్మాత బీఆర్ అంబేద్కర్ జయంతి వేడుకల్లో అధికారులు పారదర్శకత పాటించకుండా కేవలం కాంగ్రెస్ పార్టీ కార్యక్రమంగా నిర్వహించి ఇతర సంఘాలను అవమానిస్తారా..? అని తెలంగాణ రక్షణ సమితి (డెమోక్రటిక్) పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు డా.వాసంపల్లి ఆనంద్‌బాబు, రాష్ట్ర కార్యదర్శి ఈదునూరి నర్సింగ్ ప్రశ్నించారు. గోదావరిఖనిలో సోమవారం రామగుండం నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన డా.బీఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలు కేవలం కాంగ్రెస్ పార్టీ కోసమేనా అని ప్రశ్నించారు. వేదికపై కాంగ్రెస్ పార్టీ నాయకులనే ఆహ్వానించి ఒకరిద్దరు దళిత సంఘాల నాయకులను పిలిచి మిగతా పార్టీలను విస్మరించారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ సాక్షిగా ఈ జయంతి వేడుకల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులే పెత్తనం చెలాయించడం, ఇతర పార్టీలకు ప్రాధాన్యత ఇవ్వకపోవడం అవమానంగా భావిస్తున్నట్లు తెలిపారు. అన్ని రాజకీయ పార్టీలు, అన్ని దళిత సంఘాలకు సమాన గౌరవం ఇవ్వాల్సింది పోయి కేవలం కాంగ్రెస్ పార్టీ కార్యక్రమంగా జరుగుతున్నా అధికారులు చోద్యం చూడటం సరైంది కాదన్నారు. ఇలాంటి పరిస్థితి ఎప్పుడూ రాలేదనీ, ఈసారి అంబేద్కర్ జయంతి వేడుకల్లో సమానత్వం కొరవడిందని ఆరోపించారు. అంబేద్కర్ అందరివాడు అంటూ వేదికపై ఉపన్యాసాలు ఇచ్చిన నాయకులు ఆచరణలో మాత్రం ఒంటెద్దుగా వ్యవహరించడం సరైంది కాదన్నారు.

## అంబేద్కర్ ను అవమానిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

ముత్తారం, ఏప్రిల్ 14: రాజ్యాంగా నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌ను కాంగ్రెస్ ప్రభుత్వం అవమానిస్తున్నదని బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు పోతుపెద్ది కిషన్ రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో అరోపించారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ హైదరాబాద్‌లో రాష్ట్ర ప్రజలే కాకుండా దేశం గర్వించేలా బీఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేసి ప్రజల సందర్శన కోసం అవకాశం కల్పించారని పేర్కొన్నారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అంబేద్కర్ విగ్రహాన్ని ప్రజలు సందర్శించకుండా గేట్లకు తాళాలు వేసి అంబేద్కర్‌ను అవమానిస్తుందని మండిపడ్డారు. మంథని నియోజకవర్గంలో మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అంబేద్కర్ విగ్రహన్ని అవిష్కరించడం విడ్డూరంగా ఉందని పేర్కొన్నారు. గ్రామాల్లో కాంగ్రెస్ నాయకులు జై భీం అంటూ ప్రచారం చేయడం ప్రజలను మభ్యపెట్టడమేనని విమర్శించారు.

## ఉప ముఖ్యమంత్రిని కలిసిన రామగుండం సీపీ

ఫర్టిలైజర్‌సిటీ, ఏప్రిల్ 14: మంచిర్యాల్ జిల్లా పట్టణంలో పలు అభివృద్ధి శంకుస్థాపన కార్యక్రమాలకు సోమవారం విచ్చేసిన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కను రామగుండం పోలీసు కమిషనర్ అంబర్ కిషోర్ ఝా మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ మేరకు స్థానిక మంచిర్యాల కలెక్టరేట్‌లోని హెలిపాడ్ వద్ద డీప్యూటీ సీఎంను కలిసిన సీపీ పుష్పగుచ్ఛం అందజేశారు.

## వనం వీడి జనంలోకి..

కోరుట్ల రూరల్, ఏప్రిల్ 14: సుమారు 30 ఏళ్ల తర్వాత మావోయిస్టు బత్తుల గంబాల్ అలియాస్ పసుల వసంత వనంబాట వీడి జనజీవన స్రవంతిలో కలిశారు. కోరుట్ల పట్టణంలోని అంబేద్కర్‌నగర్‌లో గల తన నివాసం వద్ద సోమవారం ఆమె బంధువులను కలిశారు. వివరాల్లోకి వెళ్తే.. కోరుట్లకు చెందిన పసుల రాంరెడ్డితో కథలాపూర్ మండలం సిరికొండకు చెందిన బత్తుల నడిపి గంబాలకు చిన్నతంలోనే వివాహమైంది. పసుల రాంరెడ్డి 1979లో పీపుల్స్ వార్‌లో చేరగా, కొద్ది రోజులకే అరెస్టు అయ్యాడు. జైలు నుంచి విడుదలయ్యాక ఏడాదిపాటు ఇంటి వద్ద ఉన్నాడు. మళ్లీ పీపుల్స్ వార్‌తో అజ్ఞాతంలోకి వెళ్లాడు. ఎనిమిదేండ్ల తర్వాత రాంరెడ్డితో వసంత పీపుల్స్ వార్‌లోకి వెళ్లారు. అజ్ఞాతంలో ఉండగానే కూతురు భవాని జన్మించింది. ముంబైలో ఉండే రాంరెడ్డి అన్న సాయిబాబాకు భవానిని ఐదేండ్లు ఉన్నప్పుడే అప్పగించి వనంలోకి వెళ్లింది.

**పత్రికా ప్రకటన**

ఇందుమూలంగా సమస్త జనులందరికీ తెలియజేయునది ఏమనగా నాయొక్క క్లయింటు అయిన CHIRRAM POCHAMALLU, S/o. CHIRRAM BHEERAIAH, NTPC, Ramagundam ఉద్యోగి గారి భార్య అయిన KOMMU ANASUYA గారి పేరు KOMMU ANASUYA దీనికి రుజువు ఆమె యొక్క ఆధార్ కార్డు (Aadhaar Card No: 2795 9266 0920) నా Client భార్య గారి పేరుకు సంబంధించి ఏమైనా అభ్యంతరాలు, ఎవరికైనా ఉన్నచో రెండు రోజులలో మా Office కి వచ్చి మీ అభ్యంతరాలు తెలియజేయగలరు.

Date: 14-04-2025

ఇట్లు: సం/- RENUKA JAGIRI
Advocate & Notary
H.No. 4-5-174/1/A/1, Annapurna Colony, NTPC
Ramagundam Mandal, Peddapalli Dist. T.G

**PUBLIC NOTICE**

The General Public is hereby informed that my client, Mrs. Dadi @ Kommu Sharada, D/o. Late. Dadi Pocham& W/o. Kommu Odelu, Aged 40 years, Occ: House-wife, R/o.H.No.7-5-322, Bapuji Nagar, Godavarikhani, Ramagundam Mandal, Peddapally District-505209, who is the absolute owner and possessor of the **agricultural lands in survey no.867, 868 & 869 to an extent of 0.16 Gts., 0.36 Gts., & 0.29 Gts., situated at Wadkapur Village, Julapally Mandal, Peddapally Dist, Telangana,** along with **Old House Property bearing its H.No. 4-129, admeasuring 0.08 Gts., situated at Julapally Village** through Inheritance after the death of her Grandfather, **Dadi Gopal@ Gopaiah** and father, **Dadi Pocham.**
That, **my client's uncle, Dadi Komuraiah** is selling the said properties to the third parties illegally without doing Partition among him and my client, and as such, my client is having absolute legal right and ownership by virtue of deaths of **Late. Dadi Gopal @ Gopaiah** and **Dadi Pocham** over the above mentioned Properties may directly contact me or to my client (Mobile No: 9290444156) for any of your grievances within seven days.
My client hereby requested to the **GENERAL PUBLIC may be CAUTION about this Properties of agricultural lands in survey no.867, 868 & 869 to an extent of 0.16 Gts., 0.36 Gts., & 0.29 Gts., situated at Wadkapur Village, Julapally Mandal, Peddapally Dist; and Old House Property bearing its H.No.4-129, admeasuring 0.08 Gts., situated at Julapally Village.** That, if anyone entered in to any such prior and post agreements, Sale Deeds and any other agreements after the year 2013 with **DADI KOMURAIAH,** shall be cancelled and void and moreover my client will not be responsible for any costs and consequences arising thereof.
**That if any kinds of transaction happened in my client's absence without her consent will be treated as null and void.**

Sd/- KOLIPAKA LAKSHMAN
Advocate M.COM, LLM, P.G.D.C.A

నమస్తే తెలంగాణ CLASSIFIED

**పాస్‌పోర్ట్ పోయినది**

నేను, గుంజి మల్లికార్జున్ S/o. గుంజి రమణయ్య H.No. 1-8-10/1, ఆదర్శనగర్ మెట్‌పల్లి టౌన్ మరియు మండలం జగిత్యాల జిల్లా, నా పాస్‌పోర్ట్ నెం. P6900458 హైదరాబాద్ నుంచి మెట్‌పల్లికి బస్సులో వెళ్తున్నప్పుడు పోయింది. ఒక వేళ ఎవరికైనా దొరికినట్లయితే దయచేసి కాల్ చేయండి. సెల్ : 9985273703

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 9182 777 571
9182 777 189